

సదస్సు పోస్టరును ఆవిష్కరిస్తున్న గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి, తదితరులు

21న ప్రకృతి విజ్ఞాన చికిత్సపై జాతీయ సదస్సు

● ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో...

పంజాగుట్ట, జనవరి 17(ఆంధ్రజ్యోతి): సిద్ధార్థ యోగ విద్యాలయం, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలోని రామచంద్ర ప్రకృతి ఆశ్రమంలో ఈ నెల 21న ప్రకృతి విజ్ఞాన చికిత్సపై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ సదస్సుకు సంబంధించిన పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సదస్సులో వంద రకాల దేశవాళీ బియ్యం, వందరకాల కూరగాయల దేశవాళి విత్తనాలు, మట్టి కుండల తయారీ, సహజ రంగులు, ఖాదీ, చేనేత, తాటి ఆకుల బొమ్మలు, ఔషద మొక్కలు, గానుగ నూనె, సిరి ధాన్యాలు, ఇతర ప్రదర్శనలు, అమ్మకాలు చేస్తామన్నారు. ప్రముఖుల సందేశాలు, ప్రకృతి వైద్యం ద్వారా చికిత్స పొంది వ్యాధులు తగ్గిన వారి అనుభవాలను పంచుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ సమావేశంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాంధారి ప్రభాకర్, మహిళా కన్వీనర్ యానాల రాధిక, ప్రతినిధులు గిరిధర్, టి.సురేందర్, సుభాష్, గోవర్ధన్, సాయితేజ, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'ఏడాది పాటు శ్రీకృష్ణదేవరాయల విశిష్టతను వివరించే కార్యక్రమాలు'

పంజాగుట్ట, జనవరి 17(ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణ దేవరాయ కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏడాది పాటు శ్రీకృష్ణదేవరాయల విశిష్టతను వివరించే కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తామని ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ రమేష్ నాయుడు తెలిపారు. శ్రీకృష్ణదేవరాయల 553వ జయంతి వేడుకలను ఘనంగా ప్రారంభిస్తామని తెలిపారు. బుధవారం సోమాజిగూడలోని ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటి తరం పాలకులకు శ్రీకృష్ణదేవరాయలు ఆదర్శమని అన్నారు. ప్రజా రంజకమైన పాలన అందించిన చక్రవర్తిగా ప్రపంచ ఖ్యాతిగాంచిన మహోన్నత వ్యక్తి ఆయన అని కొనియాడారు. ఈ సమావేశంలో ట్రస్టీలు నెహ్రూ, ఉమాకాంతు, తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి కోటి ప్రత్యంగిరా మహాయాగం

● ఎన్టీఆర్‌స్టేడియంలో...

పంజాగుట్ట, జనవరి 17(ఆంధ్రజ్యోతి): తమిళనాడు రాష్ట్రం కుర్తాళం సిద్ధేశ్వరీ పీఠం ఆధ్వర్యంలో పీఠాధిపతులు పరమహంస పరివ్రాజకాచార్యులు జగద్గురువులు సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి 88వ అవతరణోత్సవం సందర్భంగా దేశంలోనే మొదటిసారిగా 108 హోమ గుండాలతో, 25 వేల కిలోల ఎండు మిరపకాయలతో కోటి ప్రత్యంగిరా మహా యాగం ఈ నెల 21 నుంచి 28 వరకు ఎన్టీఆర్ స్టేడియంలో జరగనుంది. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పీఠం ధర్మాధికారి వల్లూరు శివకోటేశ్వర రాజు, కార్యదర్శి మునిపల్లె శ్రీనివాస్, వెంకటరమణ శర్మ, ఎస్.శ్రీనివాస్, విఠల్ శర్మతో కలిసి వివరాలు వెల్లడించారు. మహాయజ్ఞంలో భాగంగా ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6.30గంటల వరకు యాగం, సాయంత్రం 6.30 గంటల నుంచి భక్తి సంగీతం, శ్రీ లలితా, శ్రీ విష్ణు, సౌందర్యలహరి, హనుమాన్ చాలీసా పారాయణములు జరుగుతాయని, రాత్రి 7.30 గంటలకు వివిధ దేవతల కల్యాణోత్సవం తరువాత జగద్గురు సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి వారి అనుగ్రహ భాషణం జరుగుతుందన్నారు. ఈ నెల 23న రాత్రి జగద్గురు సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి వారి 88వ అవతరణోత్సవ వేడుకలు జరుగుతాయన్నారు.

మైనారిటీ గురుకులాలకు దరఖాస్తుల ఆహ్వానం

రంగారెడ్డి అర్బన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా పరిధిలోని తొమ్మిది మైనారిటీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కె.నవీన్ కుమార్‌రెడ్డి సూచించారు. జిల్లాలోని హయత్‌నగర్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, బాలాపూర్(బాలురు), ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్, హయత్‌నగర్, ఫరూఖ్‌నగర్, మొయినాబాద్(బాలికల) మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ గ్రూప్‌లు, 5వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే, 6,7,8వ తరగతి బ్యాక్‌లాగ్ ఖాళీలను(మైనారిటీలకు మాత్రమే) భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఫిబ్రవరి 6వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

నిథమ్ డైరెక్టర్‌ను తొలగించాలి

రాయదుర్గం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని నిథమ్ డైరెక్టర్ చిన్నంరెడ్డిని తొలగించి నిథమ్‌ను కాపాడాలని ఉద్యోగులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. పలువురు ఉద్యోగులు, సిబ్బంది మాట్లాడుతూ.. చిన్నంరెడ్డిని వెంటనే తొలగించి నిథమ్‌లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు జీతాలు సక్రమంగా అందేలా చూడాలని కోరారు. నిరసనలు ఆపకపోతే మెమోలు జారీ చేస్తామని బెదిరిస్తున్నాడని తెలిపారు. పై అధికారులు స్పందించి చిన్నంరెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



కళాకారులతో మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ

దైవసన్నిధానంలో ఘనంగా స్వర నీరాజనం

బంజారాహిల్స్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): విశాఖశారదపీఠం పాలిత ఫిలింనగర్ దైవసన్నిధానంలో బుధవారం జరిగిన స్వర నీరాజనం ఆకట్టుకుంది. మల్కాజిగిరికి చెందిన లలితాసహస్రనామం బృందం, సీతారామ మ్యూజిక్ సెంటర్ ఆధర్యంలో కళాకారులు రామ భజన, హనుమాన్ చాలీసా, రామనామ సంకీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి కోశాధికారి, మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ పాల్గొని కళాకారులను సన్మానించారు.

● బాలానగర్ ఏసీపీకి సన్మానం



ఎర్రగడ్డ శాంతి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గంటా మల్లేష్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు బాలానగర్ ఏసీపీ ఏ.గంగారామ్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శాంతి సంఘం సలహాదారు కె.బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ డి.సంజీవ, సభ్యులు సి.నర్సింగ్ రావు, మల్లుంకర్ మహేందర్‌జీ, డాక్టర్ రవీందర్, ఖలీల్, టి.ధారాసింగ్, జి.రఘు, అహ్మద్, గంటా శ్రీనివాస్, జి.దయానంద్, జి.వంశీ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

- ఎర్రగడ్డ, జనవరి 17 (ఆంధ్రజ్యోతి)


జోరుగా.. హుషారుగా..
స్కేటింగ్ చేద్దామా..



జూబ్లీహిల్స్‌లో స్కేటింగ్ చేస్తున్న విద్యార్థులు

● స్కేటింగ్ చేసేందుకు మొగ్గు చూపుతున్న విద్యార్థులు
● కాలనీలు, బస్తీల్లో శిక్షణ ఇస్తున్న నిరుద్యోగులు

'చల్ చల్ చలో చల్‌రే చలో సరదాగా సాగాలి చలో.. వరదల్లే పొంగాలి చలో' అంటూ కాళ్లకు చక్రాలు కట్టుకొని బుడతడి నుంచి యువకుడి వరకు పరుగులు తీస్తున్నారు.



బంజారాహిల్స్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): వేసవి వచ్చిందంటే చాలు పిల్లల, విద్యార్థులు, యువకులు స్కేటింగ్ చేసేందుకు ఎక్కువ శాతం మొగ్గు చూపుతున్నారు. గతంతో పోలిస్తే ఇప్పుడు స్కేటింగ్ చేస్తున్న వారి సంఖ్య పదింతలు పెరిగింది. ఇది కేవలం ఆటవిడుపుగా కాకుండా పోటీల్లో పాల్గొనే వరకూ వచ్చింది. ఎల్‌బీ స్టేడియంలో మాత్రమే అందుబాటులో ఉండే స్కేటింగ్ ట్రైనింగ్ ఇప్పుడు దాదాపు అన్ని బస్తీల్లో, కాలనీల్లో శిక్షకులు స్వయంగా వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారు.



పాఠశాలలో చిన్నారుల స్కేటింగ్

అటు వ్యాయామం.. ఇటు సరదా...

స్కేటింగ్ వల్ల రెండు లాభాలు ఉన్నాయి. రోజూ స్కేటింగ్ చేయడం వల్ల వ్యాయామంతో పాటు సరదాగా షికారు చేయవచ్చు. నిత్యం గంట పాటు స్కేటింగ్ చేస్తే పూర్తి ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు కూడా అంటున్నారు. స్కేటింగ్ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుంది. చిరు ప్రాయంలో స్కేటింగ్ నేర్పిస్తే చాలా ఉపయోగాలు ఉంటాయి. కొంచెం ఎదిగిన వారిలో ఎముకలకు దెబ్బలు తగిలే అవకాశాలు ఎక్కువ. చిన్న పిల్లల ఎన్నిసార్లు కిందపడ్డా వారి దేహానికి ఎముకలకు పెద్ద నష్టం ఉండదు.

కాలనీలు, బస్తీల్లో..

ఎత్తు పల్లాలు లేకుండా రోడ్లు కనిపిస్తే చాలు అక్కడ విద్యార్థులు స్కేటింగ్ చేసేస్తున్నారు. నిరుద్యోగ యువకులు వారానికి రెండు రోజుల పాటు శిక్షణ ఇస్తూ ఉపాధి పొందుతున్నారు. తక్కువ ఖర్చుతో స్కేటింగ్ నేర్చుకునే అవకాశం ఉండటంతో బస్తీ వాసులు కూడా తమ పిల్లలను శిక్షణకు పంపిస్తున్నారు. అంతేకాకుండా మున్సిపల్ గ్రౌండ్స్, ఖాళీ స్థలాల్లో స్కేటింగ్‌లో శిక్షణ పొందుతున్నారు. జూబ్లీహిల్స్‌లో మూడు ప్రాంతాల్లో స్కేటింగ్ శిక్షణ ఇస్తున్నారు.

జాగ్రత్తలు అవసరం..

స్కేటింగ్ చేసే వారు చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. స్కేటింగ్ ప్యాడ్ కాళ్లకు వేసుకునే ముందు తప్పని సరిగా షూ దరించాలి. పడిపోయినప్పుడు దెబ్బలు తగలకుండా మోకాలికి, మోచేతికి ప్యాడ్‌లు వేసుకోవడం శ్రేయస్కరం. తలకు హెల్మెట్ పెట్టుకోవడం మరిచిపోవద్దు. స్కేటింగ్ చేయాలనుకునే వారు ఆరోగ్య సూత్రాలను కూడా పాటిస్తూ ఉంటారు.

కొన్ని ప్రైవేటు పాఠశాలలు కూడా స్కేటింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి.

ఇలా నేర్చుకోవాలి..

స్కేటింగ్ నేర్చుకోవాలని అనుకున్నప్పుడు ముందుగా మంచి శిక్షకుడిని ఎన్నుకోవాలి. శిక్షకుడు సూచించిన స్కేటింగ్ వీల్స్‌ను మాత్రమే కొనుగోలు చేయాలి. కొన్ని రకాలు తక్కువ ధరకు దొరుకుతాయి. కానీ, వాటి ద్వారా స్కేటింగ్ నేర్చుకునేందుకు చాలా సమయం పడుతుంది.

చిన్న వయసు నుంచే శిక్షణ..

పిల్లలు చిన్న వయసు నుంచే శిక్షణ పొందితే ఆరోగ్య పరంగా చాలా మేలు చేకూరుతుంది. స్కేటింగ్ చేసే చిన్నారుల్లో ఏకాగ్రత పెరుగుతుంది. గతంలో కన్నా ఇప్పుడు తల్లిదండ్రుల్లో మార్పు వచ్చింది. స్కేటింగ్‌లో రాణించేలా తమ పిల్లలను ప్రోత్సహిస్తున్నారు. జాతీయ. అంతర్జాతీయ స్థాయిలో కూడా స్కేటింగ్‌లో విద్యార్థులు మెరుగ్గా రాణిస్తున్నారు.

- సత్యనారాయణ, శిక్షకుడు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

బేగంపేట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం బేగంపేట డివిజన్‌లోని మోతిలాల్ నెహ్రూనగర్‌లో కార్పొరేటర్ మహేశ్వరితో కలిసి పాదయాత్ర నిర్వహించి స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. ప్రధాన రహదారి నుంచి కాలనీలోకి వెళ్లే రోడ్డును పలువురు ఆక్రమించి నిర్మాణాలు చేశారని, వాహనాలను కాలనీ రోడ్లపై పార్క్ చేయడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు తలసానికి తెలిపారు. వెంటనే ఆక్రమణలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కాలనీ రోడ్లలో వాహనాలు పార్క్ చేయకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. అనంతరం కాలనీలోని పార్కును పరిశీలించారు. పార్కులలో ఒక స్టోర్ రూం, గ్రీనరీ పెంపు ఇతర సౌకర్యాల కల్పన కోసం ప్రతిపాదనలు రూపొందించాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులతో పాటు పలు విభాగాల అధికారులు, బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, శ్యామ్‌సుందర్, శ్రీనివాస్ గౌడ్ విశాల్, తదితరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ పోలీస్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

ఏడు ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తాం

● ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్

పంజాగుట్ట, జనవరి 17(ఆంధ్రజ్యోతి): దళితక్రైస్తవుల జనాబా అత్యధికంగా ఉన్న సికింద్రాబాద్, జహీరాబాద్, మల్కాజిగిరి, పెద్దపల్లి, వరంగల్, ఖమ్మం, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాలలో తాము పోటీ చేస్తామని దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులు హిందూ మతం నుంచి ఇస్లాం, క్రైస్తవంలోకి మారితే వారి రిజర్వేషన్ రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వకుండా, వర్గీకరణ చేయకుండా మోసం చేస్తున్న బీజేపీని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించడమే తమ లక్ష్యమన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్

దళిత క్రైస్తవ దండోరా రాష్ట్ర కమిటీ..

దళిత క్రైస్తవ దండోరా తెలంగాణ రాష్ట్ర కమిటీని ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ ప్రకటించారు. రాష్ట్ర కన్వీనర్‌గా కాశి సతీష్ కుమార్, కోకన్వీనర్లుగా గట్టు అశోక్, ఎస్.జాన్, కె.ఇర్మియా, జి.రవి కుమార్, కె.పోచయ్య కొర్నేల్, అనంద్ రాజ్, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్‌గా బి.జి అంజన్ కుమార్, యూత్ కన్వీనర్‌గా కె.సూర్యప్రకాష్ నియమితులయ్యారు.

ముద్రణాలయానికి పూర్వవైభవం తీసుకురండి

ఖైరతాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయానికి పూర్వవైభవం తీసుకురావాలని టీఎన్‌జీవో రాష్ట్ర కార్యదర్శి ఎం.జగదీశ్వర్‌తో పాటు ఇటీవలే ఎన్నికైన నగర అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్, హరికృష్ణను ముద్రణాలయం జేఏసీ కన్వీనర్ బాల్‌కుమార్ నేతృత్వంలో ప్రతినిధులు బుధవారం కలిసి విజ్ఞప్తి చేశారు. ఖైరతాబాద్‌లోని ముద్రణాలయంలో 40 సంవత్సరాల క్రితం నాటి యంత్రాలు ఉన్నాయని, కొత్త ప్రింటింగ్, బైడింగ్ యంత్రాలను కొనుగోలు చేస్తే రాష్ట్రంలోని విద్యార్థులకు అవసరమయ్యే పాఠ్యపుస్తకాలను తయారుచేస్తామన్నారు. ఈ విషయమై ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ ఇచ్చేలా సహకరించాలని టీఎన్‌జీవో ప్రతినిధులను కోరినట్లు బాల్‌కుమార్ తెలిపారు. ఇందులో ముద్రణాలయ జేఏసీ చైర్మన్ విశ్వసేన, కో కన్వీనర్ ఎస్.వినోద్‌కుమార్, ప్రతినిధులు ఎం.నరేష్, కుర్మన్న, శ్రీనివాస్, శ్రీరాములు, దయానంద్, రాఘవేందర్, తదితరులు ఉన్నారు.



జగదీశ్వర్, శ్రీకాంత్, హరికృష్ణను కలిసిన బాల్‌కుమార్, తదితరులు

కిడ్నీ మార్పిడి సక్సెస్..

బంజారాహిల్స్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): థ్రాంబోటిక్ మైక్రో అంజియోపతి(టీఎంఎ) సిండ్రోమ్ లక్షణాలతో కిడ్నీ వ్యాధి చివరి దశలో ఉన్న రోగికి వైద్యులు విజయవంతంగా మూత్ర పిండాల మార్పిడి పూర్తి చేశారు. బంజారాహిల్స్‌లోని విరించి ఆస్పత్రిలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆస్పత్రి నెఫ్రాలజీ టీమ్ హెడ్ డాక్టర్ కేఎస్ నాయక్, డాక్టర్ నవీన్ కుమార్ మట్టెవాడ, సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ నవీన్ మెడి వివరాలు వెల్లడించారు. 'జార్ఖండ్ జమ్తారాకు చెందిన రామన్ కుమార్ సింగ్(37) మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్నారు. స్థానికంగా ఓ ఆస్పత్రుల్లో వైద్య పరీక్షలు చేయించుకోగా ఆయనకు మూత్రపిండ మార్పిడి తప్పనిసరి అని వైద్యులు తేల్చారు. తన సోదరి మూత్ర పిండం ఇచ్చేందుకు సిద్ధపడింది. ఇద్దరి బ్లడ్ గ్రూప్ వేర్వేరు కావడంతో కిడ్నీ అమర్చడం సమస్యగా మారింది. దీన్నే వైద్య పరిభాషలో థ్రాంబోటిక్ మైక్రో అంజియోపతి సిండ్రోమ్ అంటారు. దీంతో రోగిని మెరుగైన వైద్యం నిమిత్తం విరించి ఆస్పత్రికి తీసుకొచ్చారు. వైద్యులు కిడ్నీ మార్పిడి చేస్తే భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్లను విశ్లేషించారు. అనంతరం కిడ్నీని విజయవంతంగా మార్పిడి చేశారు. రోగి వేగంగా కోలుకున్నారని వైద్యులు తెలిపారు.



శస్త్ర చికిత్స చేయించుకున్న వ్యక్తితో విరించి ఆస్పత్రి వైద్యులు

గ్రిల్ హౌస్ హోటల్ సీజ్

● లైసెన్స్ రద్దు ● 17 మంది బాధితుల్లో ఆరుగురు డిశ్చార్జి
● మరో 11 మంది బొల్లారం కంటోన్మెంట్ ఆస్పత్రిలో చికిత్స



కంటోన్మెంట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

అల్వాల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): అల్వాల్ లోతుకుంటలోని గ్రిల్‌హౌస్ హోటల్ ఘటనలో సంబంధిత హోటల్ లైసెన్స్‌ను జీహెచ్ఎంసీ అధికారలు బుధవారం రద్దు చేయడంతో పాటు సీజ్ చేశారు. హోటల్ యజమానిపై అల్వాల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 13న గ్రిల్ హౌస్‌లో కొంతమంది షవర్మా తిన్నారు. వారిలో మొదట నలుగురు అస్వస్థకు గురికాగా తాజాగా మరో 13 మందికి విరేచనాలు, వాంతులు అయ్యాయి. వారంతా బొల్లారం కంటోన్మెంట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. మరికొంత మందిని సుచిత్రలోని మరో ప్రైవేట్ ఆస్పత్రిలో తరలించగా వారిలో కోలుకున్న ఇద్దరిని డిశ్చార్జ్ చేశారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఆరుగురిని డిశ్చార్జ్ చేయగా మరో 11 మంది బొల్లారం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

రక్త పరీక్షల్లో సాల్మొనెల్లా బ్యాక్టీరియా

బాధితులు అస్వస్థతకు గురికావడానికి కారణాలు తెలుసుకోవడానికి రక్త పరీక్షలు నిర్వహించడంతో సాల్మొనెల్లా బ్యాక్టీరియా ఉన్నట్లు తేలిందని జీహెచ్ఎంసీ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ బి.లక్ష్మీకాంత్ 'ఆంధ్రజ్యోతి'కి వెల్లడించారు. గుడ్డులోని పచ్చసొన, నిమ్మరసం, నూనెను మిక్సీలోవేసి మయోనైస్‌ను తయారు చేస్తారు. వాటిని శుభ్రం చేయకుండానే మిక్సీలో వేస్తారు. కొన్నిసార్లు గుడ్డు షెల్ కూడా అందులో పడుతుంది. పరిశుభ్రత పాటించకపోవడం కారణంగా అలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు.

మయోనైస్‌ను నిల్వ చేస్తే అంతే..!

గుడ్డుకు బదులు సోయాబీన్స్‌తో కూడా మయోనైస్‌ను తయారు చేసుకోవచ్చని హోటళ్ల యజమానులకు వివరించామన్నారు. వెజ్ మయోనైస్‌తో పోల్చుకుంటే గుడ్డుతో తయారు చేసిన మయోనైస్ రుచి ఉండటంతో షవర్మా, పిజ్జాలు, ఎగ్‌బర్గర్, వెజ్‌బర్గర్ తదితర వాటిలో వీటిని ఉపయోగిస్తారని లక్ష్మీకాంత్ వివరించారు. మయోనైస్ వెంటనే ఉపయోగించాలని, నిలువ ఉంచితే అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందన్నారు. గ్రిల్‌హౌజ్ యజమాని తౌఫిక్‌పై ఐపీసీ 273, 269 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు అల్వాల్ స్టేషన్‌హౌజ్ ఆఫీసర్ రాహుల్ దేవ్ తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, జనవరి 17(ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ శ్రీనివాస్ తెలిపారు. 11కేవీ శ్రీ చైతన్య, జర్నలిస్ట్ కాలనీ ఫీడర్ల పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 11కేవీ కాకతీయ హిల్స్, నందగిరి హిల్స్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 12.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు, ప్రసాద్ ఓహెచ్, పద్మాలయ స్టూడియో ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

గ్రీన్ ల్యాండ్స్ ఏడీఈ పరిధిలో...

గ్రీన్ ల్యాండ్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ కిషోర్ కుమార్ తెలిపారు. 11కేవీ సనత్‌నగర్, పాటిగడ్డ క్వార్టర్స్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 11కేవీ ఎఫ్‌సీఐ గోడౌన్, పైగా ప్యాలెస్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

సైఫాబాద్ ఏడీఈ పరిధిలో...

సైఫాబాద్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ తెలిపారు. 11కేవీ బంజారా అవెన్యూ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 11కేవీ రేణుక ఎంక్లేవ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

'4వ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి'

మంగళ్‌హాట్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 4వ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని 4వ తరగతి కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన కేంద్ర సంఘం ఎన్నికల్లో ఆరోసారి రాష్ట్ర అధ్యక్షుడిగా గడ్డం జ్ఞానేశ్వర్ ఎన్నిక కాగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొండూరు గంగాధర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం నాంపల్లి గృహకల్ప ప్రాంగణంలోని కేంద్ర సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 22న యూనియన్ కార్యాలయం భవనంలో మహా చండియాగం నిర్వహించిన అనంతరం ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుందని తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించి ఉద్యోగుల సమస్యలపై చర్చించి ప్రభుత్వంతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

25, 26వ తేదీల్లో క్రీడా పోటీలు

రాజేంద్రనగర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 25, 26వ తేదీల్లో వాలీబాల్, బ్యాడ్మింటన్, క్యారమ్స్ పోటీలను నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షుడు వేముల వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటేశ్, క్రీడల కార్యదర్శులు వి.లక్ష్మణ్‌దాస్ ఓ ప్రకటనలో తెలిపారు. వాలీబాల్ పోటీలో ప్రథమ బహుమతి రూ.10 వేలు, ద్వితీయ రూ. 5 వేలు, బ్యాడ్మింటన్ పోటీలో ప్రథమ బహుమతి రూ. 3 వేలు, ద్వితీయ రూ. 2వేలు, క్యారమ్స్‌లో ప్రథమ బహుమతి రూ. 2వేలు, ద్వితీయ రూ. వెయ్యితోపాటు షీల్డ్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 88854 62345, 92930 55950, 98482 05377లో సంప్రదించాలని వారు సూచించారు.

గిరిజన గురుకులాల్లో ప్రవేశాలకు గడువు పొడిగింపు

రాజేంద్రనగర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమ గురుకులాల్లో ఐదో తరగతిలో ప్రవేశాల గడువును ఈ నెల 20 వరకు పొడిగించినట్లు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త పీఎస్ కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందని తెలిపారు. విద్యార్థుల ఎంపిక ప్రక్రియ పాత జిల్లా యూనిట్‌గా పరిగణిస్తామని తెలిపారు.

పెద్దమ్మ దేవాలయం వద్ద దొంగ చేతి వాటం

● జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు

బంజారాహిల్స్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): పెద్దమ్మ దేవాలయం వద్ద దొంగలు చేతి వాటం ప్రదర్శించారు. ఈ నెల 16న కొండాపూర్‌కు చెందిన తమనబోయిన సంతోష్‌కుమార్ కుటుంబ సభ్యులతో జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి దేవాలయానికి వెళ్లాడు. రద్దీ అధికంగా ఉండటంతో క్యూలో నిలబడి దర్శనం చేసుకొని బయటకు వచ్చాడు. జేబులు చూసుకోగా అందులో ఉండాల్సిన రూ.20 వేల నగదు కనిపించలేదు. ఎక్కడ వెతికినా ఫలితం లేకపోవడంతో జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే లాస్య నందిత

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

తిరుమలగిరి, జనవరి 17(ఆంధ్రజ్యోతి): లాల్‌బజార్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న షెడ్డు నిర్మాణ పనులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత బుధవారం కంటోన్మెంట్ బోర్డ్ 7వ వార్డు మాజీ సభ్యుడు ప్యారసాని శ్యాం కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో మరిన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని వైద్యులకు తెలిపారు. నీటి వసతి కల్పనకు కృషి చేస్తానని అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు నివేదిత, సీనియర్ నాయకులు పనస సంతోష్, కేబి శంకర్‌రావు, వార్డు-7 అధ్యక్షుడు తేజ్‌పాల్, ఉపాధ్యక్షుడు యశ్వంత్‌కుమార్, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఉమేష్, సోషల్ మీడియా కన్వీనర్ రాజారెడ్డి, శత్రు, వైద్యులు రాజ్‌కుమార్, శ్వేత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అయోధ్యకు వెళ్తున్న లడ్డూ వద్ద పూజలు



1,265 కిలోల లడ్డూతో మర్రి శశిధర్‌రెడ్డి

సికింద్రాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : అయోధ్యలోని శ్రీరామ మందిరం ప్రారంభోత్సవంలో భాగంగా తెలంగాణ నుంచి నైవేద్యంగా వెళ్తున్న 1,265 కిలోల లడ్డూను బుధవారం మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి సందర్శించారు. శ్రీరామచంద్రునికి ప్రత్యేక పూజలు జరిపారు. లడ్డూ తయారు చేసిన శ్రీరామ క్యాటరింగ్ సర్వీస్ యజమాని నాగభూషణంను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఆర్టీఓ శ్రీనివాస్‌రెడ్డి

పరిమితికి మించి ఆటోలో ఎక్కించుకోవద్దు : ఆర్టీవో

తిరుమలగిరి, జనవరి 17(ఆంధ్రజ్యోతి): పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సికింద్రాబాద్ ఆర్టీవో శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. జాతీయ రహదారి భద్రతా కార్యక్రమంలో భాగంగా బుధవారం తిరుమలగిరిలోని ప్రధాన రహదారిలో ఎంటీఐలు, ఏఎంవిఐలు, సిబ్బందితో కలిసి హెల్మెట్లు, సీట్ బెల్టు, ధరించడంపై, వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఆర్టీఏ పరిధిలోని పలుచోట్ల బ్యానర్లు బిగించి రోడ్డుపై కరపత్రాలను పంపిణీ చేశారు.

అక్రమ కట్టడాలు కూల్చివేత



అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న దృశ్యం

బౌద్ధనగర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి డివిజన్ శ్రీనివాసనగర్‌కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా కడుతున్న అక్రమ కట్టడాలను బుధవారం జీహెచ్‌ఎంసీ అధికారులు కూల్చివేశారు. జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ ఏసీపీ రజిత నేతృత్వంలో సెక్షన్ ఆఫీసర్ సరిత, సిబ్బందితో కలిసి ఐమాత ఆలయం వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా సెట్‌బ్యాక్‌లు నిర్మిస్తున్న కట్టడాన్ని కూల్చివేశారు. నిర్మాణాలను నిబంధనల ప్రకారం నిర్మించాలని, లేనిపక్షంలో తగినచర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. కార్యక్రమంలో చైన్‌మన్‌లు అంజనేయులు, నాగయ్య పాల్గొన్నారు.

మల్కాజిగిరి నుంచి పోటీ చేసే చాన్స్ ఇవ్వండి..

- బీజేపీ అధిష్ఠానానికి మల్క కొమరయ్య విజ్ఞప్తి

సికింద్రాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ తరఫున పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని పార్టీ అధిష్ఠానానికి విద్యావేత్త, పల్లవి విద్యాసంస్థల చైర్మన్ మల్క కొమరయ్య విజ్ఞప్తి చేశారు. బుధవారం మహేంద్రహిల్స్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్లవి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పేరిట జంట నగరాలు, శివార్లలో చాలా ఏళ్లుగా విద్యాసంస్థలు నడుపుతున్నానని, లక్షలాది మంది విద్యార్థులు తమ విద్యాసంస్థల ద్వారా ఎదిగారని చెప్పారు. నిర్మాణ రంగంలో సైతం అపార అనుభవం ఉన్న తాను ప్రధాని నరేంద్రమోదీ సిద్ధాంతాలు, పాలనా దృక్షతకు ఆకర్షితుడినయ్యానని తెలిపారు. తనకు టికెట్ వచ్చినా, రాకపోయినా మల్కాజిగిరితో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని లోక్‌సభ సీట్లలో కమలం పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని కొమరయ్య పేర్కొన్నారు.

శ్రీరామ గీతావిష్కరణ



శ్రీరామ గీతాన్ని ఆవిష్కరిస్తున్న కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామి

పద్మారావునగర్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): ఈనెల 22న అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని మ్యూజిక్ గ్రూప్‌చే ఓరుగంటి ధర్మతేజ తెలుగులో, సతీష్ శ్రీవాత్సవ హిందీలో రచించి, బీఎస్ కృష్ణమూర్తి సంగీత దర్శకత్వంలో రూపొందించిన శ్రీరామ గీతాన్ని(అయోధ్య రామాలయం ప్రాణ ప్రతిష్ఠ కోసం రికార్డు చేసిన) బుధవారం పద్మారావునగర్‌లోని స్కందగిరి సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ఆవరణలో కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి సువర్ణ హస్తాలతో ఆవిష్కరించారు.

ఎలక్ట్రీషియన్ అదృశ్యం



మధుకర్

బౌద్ధనగర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : ఇంటి నుంచి వెళ్లిన ఓ ఎలక్ట్రీషియన్ అదృశ్యమైన సంఘటన వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బౌద్ధనగర్‌కు చెందిన కె.మధుకర్(34) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఎనిమిది నెలల క్రితం మధుకర్‌ను విడిచి భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ నెల ఎనిమిదో తేదీన ఉదయం తొమ్మిది గంటలకు మధుకర్ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. అతని కోసం పలుచోట్ల గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో తన కుమారుడు కనిపించడం లేదని తల్లి రాజమణి బుధవారం వారాసిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఈ పెట్టీ కేసులో ఇద్దరికి జైలు

రెజిమెంటల్‌బజార్, జనవరి 17(ఆంధ్రజ్యోతి) : ఈ పెట్టీ కేసులో ఇద్దరికి సికింద్రాబాద్ పదమూడవ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ వారం రోజుల జైలు శిక్ష విధించారు. కుమ్మరిగూడకు చెందిన మురళి, గాస్మండికి చెందిన మహమ్మద్ సోహేల్‌ఖాన్‌లపై మార్కెట్ పోలీసులు ఈ పెట్టీ కేసులు నమోదు చేసి బుధవారం మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా వారం రోజులు సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.

అనాథలకు బాసటగా స్కైఫౌండేషన్

- 2012లో ప్రారంభం
- ఆకలితో ఉన్నవారికి ఆహారం అందజేయడమే లక్ష్యం
- హైదరాబాద్, జనగాం, యాదాద్రి జిల్లాల్లో సంస్థ కార్యక్రమాలు



ఆహార పొట్లాలు అందిస్తున్న సంస్థ ప్రతినిధులు



చలికాలంలో దుప్పట్లు అందజేస్తున్న సంస్థ సభ్యులు

పద్మారావునగర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): రోడ్డు పక్కన అభాగ్యులను, అనాథలను ఎంతో మందిని చూస్తూ అయ్యో పాపమని మనసులో అనుకుని, మనదారిన మనం వెళ్లిపోతాం. కానీ, అతను వారి కోసం ఏదైనా చేయాలని సంకల్పించారు. అందులో నుంచి పుట్టిందే స్కై ఫౌండేషన్. మహబూబ్‌నగర్‌కు చెందిన వై.సంజీవకుమార్ అలాంటి నిర్భాగ్యుల ఆకలి తీర్చడం కోసం దృఢ సంకల్పంతో స్కైఫౌండేషన్ పేరుతో 2012లో స్వచ్ఛంద సంస్థను ప్రారంభించారు. పద్మారావునగర్‌లో సొంతంగా కన్సల్టెన్సీ నడుపుతున్న ఆయన తన ఆదాయం నుంచి కొంత సొమ్మును సంస్థ కార్యకలాపాలకు కేటాయించారు. రోడ్డు పక్కన ఆకలితో అలమటించే వారికి ఆహార పొట్లాలను అందించడం ప్రారంభించారు. ఈ క్రమంలో సికింద్రాబాద్, అడ్డగుట్ట ప్రాంతానికి చెందిన ఐటి ఉద్యోగి పావని తన వంతు సహకారాన్ని అందించి, సేవలకు ఇద్దరూ కలిసి సొంతంగా సంస్థ కార్యాలయ ప్రాంగణంలో అన్నం, కూరలు వండి వాటిని ప్యాక్ చేసుకొని రోడ్లు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, ఫుట్‌పాత్‌లపై ఆకలితో అలమటించే వారికి అందించడం ప్రారంభించారు. వారి వృత్తికి ఆటంకం కలగకుండా ప్రతి నెల 2వ, 4వ ఆదివారాలు అన్నదానాలు, 3వ ఆదివారం దుస్తుల పంపిణీ నిర్వహిస్తున్నారు. ఇద్దరితో ప్రారంభమైన ఈ ప్రస్థానం నేడు ఐటీ ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు విద్యార్థుల సేవల భాగస్వామ్యంతో హైదరాబాద్, జనగాం, యాదాద్రి జిల్లాల్లో కొనసాగుతోంది.

సామూహిక జన్మదినాలు

హైదరాబాద్ నగరంలో ఇప్పటి వరకు 244 అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం జూలై 5న ఒక ప్రభుత్వ పాఠశాలను ఎంచుకొని విద్యార్థులకు సామూహిక జన్మదిన వేడుకలను నిర్వహించడం, స్టేషనరీ, ఆట పరికరాలను బహుమతిగా అందించడం, భోజనాల ఏర్పాటు, పండుగల సందర్భాల్లో ప్రత్యేక వంటకాలతో అనాథలు, పేదలకు అందించడం, స్వాతంత్ర్యం, గణతంత్ర వేడుకలను ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం, పాఠశాలలకు, పోలీస్ స్టేషన్లకు మెడికల్ కిట్స్ అందించడం, మహిళా దినోత్సవాలకు వివిధ రంగాల్లో విశిష్ట సేవలను అందిస్తున్న వారిని గుర్తించి, వారిని సత్కరించడం వంటి అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటుగా.. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సైతం నిరాటంకంగా సేవలు చేయడం విశేషం. కరోనాలో రోడ్లపై తిండి దొరకక ఆకలికి అలమటిస్తున్న వీధి కుక్కలకు సైతం ఆహారాన్ని అందించారు. ఏ ఐడెంటిటీ లేని అనాథలకు కరోనా వాక్సిన్ వేయటానికి తన వంతు కృషి చేశారు. భవిష్యత్తులో సంస్థ నిరాటంకంగా సేవలను కొనసాగిస్తామని చెబుతున్నారు.

సేవలను కొనసాగిస్తా..



కన్సల్టెన్సీ ద్వారా వచ్చే ఆదాయాన్ని సామాజిక సేవలకు వినియోగిస్తున్నాను. రోడ్ల పక్క న ఉండే అనాథలు, దివ్యాంగులకు ఆశ్రయం కల్పించి, ఆహారం, వైద్యం అందించి, కొత్త జీవితాన్ని అందించాలన్నదే మా సంస్థ లక్ష్యం. భవిష్యత్తులో ఎన్ని అవాంతరాలు ఎదురైనా సేవలను కొనసాగిస్తా.

- వై.సంజీవకుమార్, స్కైఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు

పేదలకు సేవచేసే అదృష్టం లభించింది



ఆకలితో ఉన్నవారికి ఆహారాన్ని అందిస్తే వారి కళ్లల్లో కనిపించే ఆనందం వర్ణించలేము. అనాథలకు, అభాగ్యులకు, దివ్యాంగులకు నా వంతు సేవలను నిస్వార్థంగా అందించాలన్నదే నా లక్ష్యం. అలాంటి సేవలు చేసే అదృష్టం నాకు ఈ సంస్థ ద్వారా లభించింది. నా వేతనంలో నుంచి కొంత మొత్తాన్ని నెలనెలా అందిస్తున్నా.

- ఓ.పావని, స్కైఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : తలసాని



మోతిలాల్ నెహ్రూనగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయమని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం బేగంపేట డివిజన్‌లోని మోతిలాల్ నెహ్రూనగర్‌లో కార్పొరేటర్ మహేశ్వరితో కలిసి పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ప్రధాన రహదారి నుంచి కాలనీలోకి వెళ్లే రోడ్డులో పలువురు రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేశారన్నారు. ఇక్కడ కార్యాలయాల్లోకి వచ్చే వారు తమ వాహనాలను కాలనీ రోడ్లపై పార్క్ చేయడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. వెంటనే ఆక్రమణలను తొలగించాలని టౌన్‌ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. కాలనీ రోడ్లలో వాహనాలు పార్క్ చేయకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. అనంతరం కాలనీలోని పార్కును పరిశీలించారు. పార్క్‌లో ఒక స్టోర్‌రూం, గ్రీనరీ పెంపు ఇతర సౌకర్యాల కల్పన కోసం ప్రతిపాదనలు రూపొందించాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కాలనీవాసులతో పాటు అధికారులు, బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, శ్యాంసుందర్, శ్రీనివాస్‌గౌడ్, విశాల్ పాల్గొన్నారు.

రవికుమార్ కుటుంబానికి పరామర్శ

పద్మారావునగర్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): బన్సీలాల్‌పేట్ డివిజన్ గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికుమార్ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. ఇటీవల మృతిచెందిన రవికుమార్ దశదిన కర్మకు హాజరైన తలసాని రవికుమార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్‌కుమార్, కుమార్‌యాదవ్, రాజేందర్, రమేశ్ పాల్గొన్నారు.

రైళ్ల భద్రతపై జీఎం సమీక్ష

హైదరాబాద్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): రైల్వే భద్రత ప్రమాణాలపై నిరంతర తనిఖీలు, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అధికారులను ఆదేశించారు. భద్రతా కార్యకలాపాలపై జాప్యం, నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించారు. బుధవారం జోన్ ప్రధాన కార్యాలయం రైల్ నిలయంలో వివిధ విభాగాల అధిపతులతో సమావేశమై సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్, గుంటూరు, నాందేడ్ డివిజన్‌ల రైల్వే మేనేజర్లు, లాలాగూడ చీఫ్‌వర్క్ షాప్ మేనేజర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్‌తో భద్రత కార్యకలాపాలను సమీక్షించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా భద్రతపై ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలన్నారు. బ్రేక్ బైండింగ్‌లు, రైల్వే ఆస్తుల నిర్వహణ పనులను సమీక్షించారు. భద్రతా సంబంధిత పనులపై జాప్యం కూడదన్నారు. చిన్నచిన్న వైఫల్యాలను సైతం సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, యార్డ్ మాస్టర్లు, పాయింట్స్‌మన్ తదితర క్షేత్రస్థాయి సిబ్బందికి సురక్షితమైన పని విధానంపై ఆచరణాత్మక ప్రదర్శనతో పాటు రెగ్యులర్ కౌన్సెలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. రైలు కార్యకలాపాల నిర్వహణ, సిబ్బంది పని వేళలపై చర్చించారు. సిబ్బంది సరైన విశ్రాంతిని తీసుకునేందుకు కచ్చితమైన ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. రైల్వేస్టేషన్ల పునరాభివృద్ధికి సంబంధించి పనుల పురోగతిని సమీక్షించారు. రైల్వేబోర్డు నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

నిథమ్ డైరెక్టర్‌ను తొలగించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

రాయదుర్గం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని నిథమ్ డైరెక్టర్ చిన్నంరెడ్డిని తొలగించి నిథమ్‌ను కాపాడాలని ఉద్యోగులు బుధవారం నిరసన వ్యక్తం చేశా రు. పలువురు ఉద్యోగులు, సిబ్బంది మాట్లాడుతూ.. చిన్నంరెడ్డిని వెంటనే తొలగించి నిథమ్‌లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు జీతాలు సక్రమంగా అందేలా చూడాలని కోరారు. నిరసనలు ఆపకపోతే మెమోలు జారీ చేస్తామని బెదిరిస్తున్నాడని తెలిపారు. పై అధికారులు స్పందించి చిన్నంరెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గ్రిల్ హౌస్ హోటల్ సీజ్

- లైసెన్స్ రద్దు
- 17 మంది బాధితుల్లో ఆరుగురు డిశ్చార్జి
- మరో 11మంది బొల్లారం కంటోన్మెంట్ ఆస్పత్రిలో చికిత్స



బొల్లారం కంటోన్మెంట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

అల్వాల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): అల్వాల్ లోతుకుంటలోని గ్రిల్‌హౌజ్ హోటల్ ఘటనలో సంబంధిత హోటల్ లైసెన్స్‌ను జీహెచ్‌ఎంసీ అధికారులు బుధవారం రద్దు చేయడంతోపాటు సీజ్ చేశారు. సంబంధిత హోటల్ యజమానిపై అల్వాల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 13న గ్రిల్ హౌజ్‌లో కొంత మంది స్థానికులు షవర్మా తిన్నారు. వారిలో మొదట నలుగురు అస్వస్థకు గురికాగా తాజాగా మరో 13 మందికి విరేచనాలు, వాంతులు అయ్యాయి. వారంతా బొల్లారం కంటోన్మెంట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. మరి కొంత మందిని సుచిత్రలోని మరో ప్రైవేట్ ఆస్పత్రిలో తరలించగా వారిలో కోలుకున్న ఇద్దరిని డిశ్చార్జ్ చేశారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఆరుగురిని డిశ్చార్జ్ చేయగా మరో 11 మంది బొల్లారం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

రక్త పరీక్షల్లో సాల్మొనెల్లా బ్యాక్టీరియా

బాధితులు అస్వస్థతకు గురి కావడానికి కారణాలు తెలుసుకోవడానికి రక్త పరీక్షలు నిర్వహించడంతో సాల్మొనెల్లా బ్యాక్టీరియా ఉన్నట్లు తేలిందని జీహెచ్‌ఎంసీ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ బి.లక్ష్మీకాంత్ ఆంధ్రజ్యోతికి వెల్లడించారు. గుడ్డులోని పచ్చసొన, నిమ్మరసం, నూనెను మిక్సీలోవేసి తెల్లని మయోనైస్ ను తయారుచేస్తారు. గుడ్డుపై కోళ్ల రెట్ట ఉంటుంది. వాటిని శుభ్రం చేయకుండానే మిక్సీలో వేస్తారు. కొన్నిసార్లు గుడ్డు షెల్ కూడా అందులో పడుతుంది. పరిశుభ్రత ప్రమాణాలు పాటించకపోవడం కారణంగా అలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు.

మయోనైస్‌ను నిల్వ చేస్తే అంతే..!

గుడ్డుకు బదులు సోయాబీన్స్‌తో కూడా మయోనైస్‌ను తయారు చేసుకోవచ్చని, తాము నగరంలోని హోటళ్ల యజమానులకు వివరించామన్నారు. వెజ్ మయోనైస్‌తో పోల్చుకుంటే గుడ్డుతో తయారు చేసిన మయోనైస్ రుచి ఉండటంతో షవర్మా, పిజ్జాలు, ఎగ్‌బర్గర్, వెజ్‌బర్గర్ తదితర వాటిలో వీటిని ఉపయోగిస్తారని లక్ష్మీకాంత్ వివరించారు. తయారు చేసిన మయోనైస్ వెంటనే ఉపయోగించాలని, నిలువ ఉంచి వినియోగిస్తే అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందన్నారు. ఇక నుంచి ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేక తనిఖీలు చేస్తామన్నారు. ఇప్పటికే గ్రిల్‌హౌజ్ యజమాని తౌఫిక్‌పై ఐపీసీ 273, 269 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసినట్లు అల్వాల్ స్టేషన్‌హౌజ్ ఆఫీసర్ రాహుల్‌దేవ్ తెలిపారు.

మైనారిటీ గురుకులాలకు దరఖాస్తుల ఆహ్వానం

రంగారెడ్డి అర్బన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా పరిధిలోని తొమ్మిది మైనారిటీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కె.నవీన్ కుమార్‌రెడ్డి సూచించారు. జిల్లాలోని హయత్‌నగర్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, బాలాపూర్(బాలురు), ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్, హయత్‌నగర్, ఫరూఖ్‌నగర్, మొయినాబాద్(బాలికల) మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, హెచ్‌ఈసీ, సీఈసీ గ్రూప్‌లు, 5వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే, 6,7,8వ తరగతి బ్యాక్‌లాగ్ ఖాళీలను(మైనారిటీలకు మాత్రమే) భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఫిబ్రవరి 6వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

21న ప్రకృతి విజ్ఞాన చికిత్సపై జాతీయ సదస్సు

- ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో..

పంజాగుట్ట : సిద్ధార్థ యోగ విద్యాలయం, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలోని రామచంద్ర ప్రకృతి ఆశ్రమంలో ఈ నెల 21న ప్రకృతి విజ్ఞాన చికిత్సపై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జాతీయ సదస్సుకు సంబంధించిన పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సదస్సులో వంద రకాల దేశవాళీ బియ్యం, వందరకాల కూరగాయల దేశవాళి విత్తనాలు, మట్టి కుండల తయారీ, సహజ రంగులు, ఖాదీ, చేనేత, తాటి ఆకుల బొమ్మలు, ఔషద మొక్కలు, గానుగ నూనె, సిరి ధాన్యాలు, ఇతర ప్రదర్శనలు, అమ్మకాలు చేస్తామన్నారు. ప్రముఖుల సందేశాలు, ప్రకృతి వైద్యం ద్వారా చికిత్స పొంది వ్యాధులు తగ్గిన వారి అనుభవాలను పంచుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాంధారి ప్రభాకర్, మహిళా కన్వీనర్ యానాల రాధిక, ప్రతినిధులు గిరిధర్, టి.సురేందర్, సుభాష్, గోవర్ధన్, సాయితేజ, శివారెడ్డి పాల్గొన్నారు.



శస్త్ర చికిత్స చేయించుకున్న వ్యక్తితో వైద్యులు

కిడ్నీ మార్పిడి విజయవంతం

బంజారాహిల్స్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): థ్రాంబోటిక్ మైక్రో అంజియోపతి(టీఎంఏ) సింఢ్రోమ్ లక్షణాలతో కిడ్నీ వ్యాధి చివరి దశలో ఉన్న రోగికి వైద్యులు విజయవంతం గా మూత్ర పిండాల మార్పిడి పూర్తి చేశారు. బంజారాహిల్స్‌లోని విరించి ఆస్పత్రిలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆస్పత్రి నెఫ్రాలజీ టీమ్ హెడ్ డాక్టర్ కేఎస్ నాయక్, డాక్టర్ నవీన్ కుమార్ మట్టెవాడ, సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ నవీన్ మెడి వివరాలు వెల్లడించారు. 'జార్ఖండ్ జమ్తారాకు చెందిన రామన్ కుమార్ సింగ్(37) మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్నారు. స్థానికంగా ఓ ఆస్పత్రుల్లో వైద్య పరీక్షలు చేయించుకోగా ఆయనకు మూత్ర పిండ మార్పిడి తప్పనిసరి అని వైద్యులు తేల్చారు. తన సోదరి మూత్ర పిండం ఇచ్చేందుకు సిద్ధ పడింది. ఇద్దరి బ్లడ్ గ్రూప్ వేర్వేరు కావడంతో కిడ్నీ అమర్చడం సమస్యగా మారింది. దీన్నే వైద్య పరిభాషలో థ్రాంబోటిక్ మైక్రో అంజియోపతి సింఢ్రోమ్ అంటారు. దీంతో రోగిని మెరుగైన వైద్యం నిమిత్తం విరించి ఆస్పత్రికి తీసుకొచ్చారు. వైద్యులు కిడ్నీ మార్పిడి చేస్తే భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్లను విశ్లేషించారు. అనంతరం కిడ్నీని విజయవంతంగా మార్పిడి చేశారు. రోగి వేగంగా కోలుకున్నారని వైద్యులు తెలిపారు.



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న అతిథులు

రజనీ గంగాధర్ రచనలు ఆవిష్కరణ

చిక్కడపల్లి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): పూసల ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో ప్రముఖ రచయిత పూసల రజనీగంగాధర్ రచించిన సామెత కథలు కథాసంపుటి, పద్మసౌరభం పద్యసంపుటి, గానగంధర్వ ఘంటసాల హరికథా సంపుటి ఆవిష్కరణ బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రముఖ కవి జల్ది విద్యాధరరావు పాల్గొని సంపుటాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. వాడుకలో తెలుగులో ఉన్న సామెతలను కథల రూపంలో రజనీ గంగాధర్ వెలువరించి వాటిలోని అంతరార్థం తెలిపారన్నారు. అధ్యక్షత వహించిన సాహితీకిరణం ఎడిటర్ పొత్తూరి సుబ్బారావు మాట్లాడుతూ.. తెలుగు వారి ఆరాధ్యగాయకుడు ఘంటసాల జీవిత కథను హరికథగా పాడుకునే విధంగా రచించారని అభినందించారు. బండి శంకరం, విరజానంద, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. పులివర్తి కృష్ణమూర్తి అధ్యక్షతన కవి పెద్దూరి వెంకటదాసు ఆధ్వర్యంలో కవి సమ్మేళనం జరిగింది. తంగిరాల చక్రవర్తి బాల గంగాధరయ్య రషీద్ స్వీయకవితలు చదివారు.